ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 03.07.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పుడు రాజ్యసభలో సమాధానం ఇస్తున్నారు.
2. ఉత్తరప్రదేశ్ లోని హాథ్రస్ జిల్లాలో నిన్న జరిగిన ఒక సత్సంగ కార్యక్రమంలో సంభవించిన తొక్కిసలాటలో 121 మంది చనిపోగా, 28 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంఘటనా స్థలాన్ని ఈరోజు సందర్శించి క్షతగాత్రులను పరామర్శిస్తున్నారు.
3. ఢిల్లీలో ఈరోజు గ్లోబల్ ఇండియా AI 2024 శిఖరాగ్ర సదస్సును కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించనున్నారు.
4. మాస్కోతో శాంతి చర్చలను వేగిరపరచడానికి కాల్పుల విరమణను పరిశీలించాలని హంగేరీ ప్రధానమంత్రి విక్టర్ ఓర్బన్ ఉక్రెయిన్ అధ్యక్షుడిని కోరారు.

------

**RS-PM ADDRESS**

పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పుడు రాజ్యసభలో సమాధానం ఇస్తున్నారు. ఈ ఉదయం సభ సమావేశం కాగానే ఈ తీర్మానంపై చర్చ తిరిగి ప్రారంభమైంది. యూపీపీ(ఎల్)కు చెందిన రంగ్వ్రా నార్జారీ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర

మోదీ యాక్ట్ ఈస్ట్ విధానం వల్ల ఈశాన్య ప్రాంతం అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ ప్రాంతంలో శాంతి నెలకొందని, అనేక తీవ్రవాద గ్రూపులు శాంతి ఒప్పందాలపై సంతకాలు చేశాయన్నారు. ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ ఆధ్వర్యంలో అస్సాం కూడా అద్భుతమైన అభివృద్ధిని సాధించిందని తెలిపారు. చర్చ ఇంకా కొనసాగుతోంది. అంతకుముందు, ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో నిన్న జరిగిన విషాద సంఘటనలో ప్రాణాలు కోల్పోయినవారికి సభ నివాళులర్పించింది. ఈ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోవడం, గాయపడడం బాధాకరమని, దురదృష్టకరమని చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ అన్నారు. క్షతగాత్రులకు వైద్యసహాయం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనిపై విచారణకు అధికారులు కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చట్టాన్ని తీసుకురావాలని ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే సూచించారు. హత్రాస్ ఘటనపై కేంద్ర హోంమంత్రి తప్పనిసరిగా ప్రకటన చేయాలని ఆయన కోరారు. దీనిపై ధన్కర్ మాట్లాడుతూ, ప్రతిపక్ష నేత చాలా ముఖ్యమైన అంశం ప్రస్తావించారని, ఇటువంటి సంఘటనలు జరగకుండా పరిష్కారాలను కనుగొనడానికి అధికార, ప్రతిపక్షాలు ఒక వేదికపైకి రావడం చాలా సానుకూలమైన సంప్రదాయమని అన్నారు.

- ఎస్ ఎస్ డి

**BJP-RAHUL GANDHI**

ఒక వర్గంపై లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఢిల్లీ నేతలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాహుల్ గాంధీ పదే పదే బాధ్యతారాహిత్య ప్రకటనలు చేస్తున్నారని ఢిల్లీ బిజెపి ఎంపీ బాన్సురీ స్వరాజ్ విమర్శించారు. బుజ్జగింపు రాజకీయాల కోసం రాహుల్ గాంధీ ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించారు. కాగా ఈ ఆరోపణలను రాహుల్ గాంధీ ఖండిస్తూ తన వ్యాఖ్యలు బిజెపిని ఉద్దేశించి చేసినవి మాత్రమేనని ఒక వర్గం గురించి కాదని స్పష్టత ఇచ్చారు.

- ఎస్ ఎస్ డి

**HATHRAS STAMPEDE**

ఉత్తరప్రదేశ్ లోని హాథ్రస్ జిల్లాలో నిన్న జరిగిన ధార్మిక సభ, భోలే బాబా సత్సంగం కార్యక్రమం సందర్భంగా సంభవించిన తొక్కిసలాటలో 121 మంది చనిపోగా, 28 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారిని ఆగ్రా, అలీఘర్, యథావా, హత్రాస్ ఆసుపత్రుల్లో చేర్పించారు. చనిపోయిన వారిలో 72ని గుర్తించారు. కాగా ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈరోజు హత్రాస్ పోలీస్ లైన్స్ లో పరిస్థితిని సమీక్షించారు. బాధితులను పరామర్శించేందుకు హత్రాస్ జిల్లా ఆస్పత్రికి వెళ్ళారు. కాగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని వార్తలను బట్టి తెలుస్తోంది. 80 వేల మంది పాల్గొనేందుకు అనుమతులు ఇచ్చిన ఈ ఆరాధనా కార్యక్రమంలో అంచనాలకు మించి భక్తులు పాల్గొన్నారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ సింగ్ తెలిపారు. ఈ విషాధ సంఘటనపై ఆగ్రా ఏడిజి, అలీఘర్ కమీషనర్ నేతృత్వంలో దర్యాప్తుకు ఆదేశలిచ్చారు. ఈ కమిషన్ 24 గంటల లోపు తన నివేదికను సమర్పిస్తుంది. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ , మృతుల కుటుంబాలకు 2 లక్షలు, గాయపడిన వారికి 50 వేళ రూపాయల ఎక్స్ గ్రేషియాను ప్రకటించారు. హాత్రాస్ విషాద సంఘటన తమను తీవ్రంగా కలిచి వేసిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ , ఉపరాష్ట్రపతి జగ్దీప్ ధన్కడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రధానమంత్రి మృతుల కుటుంబాలకు 2 లక్షల రూపాయలు, గాయపడినవారికి 50 వేల రూపాయల ఎక్స్ గ్రేషియాను ప్రకటించారు.రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ సైతం దుర్ఘటనపట్ల విచారాన్ని వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియచేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

NSD

**REV. GLOBAL INDIA AI SUMMIT**

గ్లోబల్ ఇండియా AI సమ్మిట్ 2024 ఈరోజు కొత్త ఢిల్లీలో ప్రారంభం కానుంది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ సదస్సును ప్రారంభించనున్నారు. రెండు

రోజుల ఈ సదస్సులో కృత్రిమ మేధ AI అప్లికేషన్, గవర్నెన్స్, నైపుణ్యాలను పెంపొందించడం కోసం, AI ఆవిష్కరణలను పెంపొందిండంలో ఎదురయ్యే క్లిష్టమైన అంశాలను లోతుగా పరిశోధించడానికి విభిన్న సమావేశాలు జరుగుతాయి. నైతిక ప్రమాణాలను, సమ్మిళితను పరిరక్షిస్తూ బాధ్యతాయుతమైన AI అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా AI పరివర్తన సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి నిబద్ధతతో ఉన్నట్లు భారత్ పునరుద్ఘాటించింది.

- ఎన్ ఎస్ డి

## HUNGRY-UKRAINE

మాస్కోతో శాంతి చర్చలను వేగిరపరచడానికి కాల్పుల విరమణను పరిశీలించాలని హంగేరియన్ ప్రధానమంత్రి విక్టర్ ఓర్బన్ ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీని కోరారు. యూరోపియన్ యూనియన్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తన మొదటి ఉక్రెయిన్ పర్యటనలో భాగంగా ఆయన ఈ ప్రతిపాదన చేశారు. హంగేరియన్ ప్రధానమంత్రి కైవ్‌లో మాట్లాడుతూ, 2022లో రష్యా పూర్తి స్థాయి దండయాత్ర ప్రారంభించిన తర్వాత జరిగిన యుద్ధాన్ని ముగించడానికి ఉక్రెయిన్ రష్యా మధ్య కాల్పుల విరమణ ప్రతిపాదన చర్చలను వేగవంతం చేయగలదని అన్నారు. ఉక్రెయిన్‌కు అందుతున్న పాశ్చాత్య దేశాల మద్దతును విమర్శించే ఓర్బన్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు అత్యంత సన్నిహితుడైన యూరోపియన్ నాయకుడిగా పరిగణించబడుతున్నారు. ఈ పర్యటన సందర్భంగా ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి డిమిత్రో కులేబా మాట్లాడుతూ, శాంతిని సాధించే మార్గాల గురించి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ నిజాయితీగా, నిర్మాణాత్మకంగా ప్రధానమంత్రి ఓర్బన్‌తో చర్చించారని చెప్పారు. ఉక్రెయిన్‌లో నివసిస్తున్న లక్ష మంది హంగేరియన్ జాతీయుల అంశంతో పాటు ద్వైపాక్షిక అంశాలపై కూడా ఇరువురు  నేతలు చర్చించారని డిమిత్రో తెలిపారు.

- ఎన్ ఎస్ డి

## BANGLADESH-INDIA CONTRIBUTION

1971లో బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో భారతదేశం అందించిన సహకారాన్ని భారత నౌకాదళ ప్రధానాధికారి (CNS) అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠితో ప్రధాన మంత్రి షేక్ హసీనా  జరిపిన

చర్చల సందర్భంగా గుర్తు చేసుకున్నారు. త్రిపాఠి బంగ్లాదేశ్‌లో అధికారిక పర్యటనలో ఉన్నారు. ఢాకాలోని జాతీయ సంసద్ భాబన్ కార్యాలయంలో ఆయన షేక్ హసీనాను కలుసుకున్నారు. రెండు దేశాల మధ్య కొనసాగుతున్న ద్వైపాక్షిక సాగర సంబంధాల పురోగతి గురించి బంగ్లాదేశ్ ప్రధానమంత్రికి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి తెలియజేసినట్లు భారత నావికాదళ ప్రతినిధి సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'లో తెలియజేశారు.

- ఎస్ ఎస్ డి

ముఖ్యమంత్రుల సమావేశం:

తెలంగాణా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం హైదరాబాద్ లో జరగనున్న నేపథ్యంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు. హైదరాబాద్ లోని జ్యోతి బా ఫూలే ప్రజభవన్ లో ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం నిర్వహించాలని నిర్ణయించటంతో, తగిన ఏర్పాట్ల పై వీరు సమీక్షించారు. మంత్రులు D శ్రీధర బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. రెండు రాష్ట్రాల మధ్య దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న అంశాలను చర్చించి పరిష్కరించుకునేందుకు సమావేశం కావాలని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి N. చంద్రబాబు నాయుడు ప్రతిపాదించగా, అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి A రేవంత్ రెడ్డి అంగీకారం తెలియజేయటంతో ఈ నెల 6 న సమావేశానికి ప్రభుత్వ య్యంత్రాంగం చురుగ్గా ఏర్పాట్లు చేస్తోంది. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లనూ కట్టు దిట్టం చేస్తున్నారు.

----MSL

**IMD-Monsoon**

రాజస్థాన్, హర్యానా, పంజాబ్ లలోని అన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. దీంతో నిర్ణీత గడువుకు ఆరు రోజుల ముందే నైరుతి రుతుపవనాలు దేశమంతటా విస్తరించినట్లయిందని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. వచ్చే నాలుగు రోజుల్లో వాయువ్య, మధ్య భారతంలోని ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన ఓ మోస్తరు

వర్షపాతం నమోదవుతుందని తెలియజేసింది. పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, గుజరాత్ లలో ఈరోజు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్ లలో భారీ వర్షపాతం నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. వచ్చే నాలుగు రోజుల్లో ఈశాన్య రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

- ఎస్ ఎస్ డి

Wimbledon

వింబుల్డన్ టెన్నిస్ లో భారత ఆటగాళ్ళు రోహణ్ బోపన్న, సుమిత్ నాగల్ ఈరోజు పురుషుల డబుల్స్ ప్రారంభ మ్యాచ్ లలో ఆడనున్నారు. రోహణ్ ఆస్ట్రేలియాకి చెందిన మ్యాథ్యూ ఎబ్డెన్ తో కలిసి ఆడుతుండగా, సుమిత్ సెర్బియా ఆటగాడు డూసాన్ లేజోవిక్ తో కలిసి బరిలోకి దిగుతున్నారు.

- ఎస్ ఎస్ డి

**Telangana Prisoners**

తెలంగాణ ప్రభుత్వం 213 మంది ఖైదీలను విడుదల చేయాలని నిర్ణయించింది. దీర్ఘకాలంగా జైల్లో మగ్గుతున్న తమవారిని విడుదల చేయాలంటూ ఖైదీల కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమర్పించిన పిటిషన్లపై స్పందిస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఖైదీల కుటుంబ సభ్యులు సమర్పించిన పిటిషన్లపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నియమాలకు లోబడి వారిని త్వరగా విడుదల చేసే అవకాశాలను పరిశీలించాలని గతంలో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**RS-PM ADDRESS**

Prime Minister Narendra Modi will reply in the Rajya Sabha this noon to the Motion of Thanks to President Droupadi Murmu's address to the joint sitting of both the Houses. When the House met this morning, the discussion on Motion of Thanks to the President' address resumed. Rwngwra Narzary of UPP(L) said, the North East region has

flourished due to Prime Minister Narendra Modi's Act East Policy. He said, peace has been brought in the region and several militant groups have signed peace treaties. He said Assam has also witnessed tremendous development under Chief Minister Himanta Biswa Sarma. The discussion is underway.

Earlier, the House paid tribute to the people who lost their lives in the tragic incident in Hathras, Uttar Pradesh yesterday. Chairman Jagdeep Dhankhar said loss of lives and injury in this tragic incident is painful and unfortunate. He said, all the necessary steps are being taken to provide medical aid to the injured. He said authorities have set up a committee to investigate the matter. Leader of Opposition Mallikarjun Kharge suggested that law should be made to stop such kinds of incidents. He said, Union Home Minister must make a statement over the Hathras' incident. On making a law to stop such incidents, the Chairman said, this is an important point raised by the Leader of the Opposition. He said, it will be an extremely healthy tradition that Treasury and Opposition benches get together to find solutions to prevent such incidents. Earlier, the House also paid obituary to the former member and observed silence in respect of departed soul.

**BJP-RAHUL GANDHI**

Delhi BJP leaders held a protest against Congress MP and Leader of Opossition, Lok Sabha Rahul Gandhi over his remarks allegedly regarding a certain community. Talking to media, Delhi BJP MP Bansuri Swaraj hit out at Mr. Gandhi for reportedly making an irresponsible statement. She alleged that Mr. Gandhi made the statement to encourage appeasement politics.

**BYTE-BANSURI SWARAJ)**

**https://x.com/ANI/status/1808367524024930611**

However, Mr. Gandhi has denied the charges saying that his comments were directed towards BJP and not a particular community.

**HUNGRY-UKRAINE**

Hungarian Prime Minister, Viktor Orban has urged Ukrainian President Volodymyr

Zelenskyy to consider ceasefire in order to speed up peace talks with Moscow. He was on his first visit to Ukraine after having just taken over as rotating president of the European Union. The Hungarian Prime Minister said in Kyiv, a ceasefire between Russia and Ukraine could speed up negotiations to end the war that followed Russia's full-scale invasion in 2022. Mr. Orban has been a critic of Western support for Ukraine and is seen as the European leader closest to Russian President Vladimir Putin. Ukraine's Foreign Minister Dmytro Kuleba said during the visit, President Zelensky had a candid but constructive discussion with Prime Minister Orban about ways to achieve peace. The two leaders also discussed bilateral issues including the 100,000 ethnic Hungarians who reside in Ukraine.

**<><><>**

Prime Minister Narendra Modi will reply to the Motion of Thanks on President's Address in Rajya Sabha today. In his reply to the debate on the President's address in Lok Sabha yesterday, Prime Minister said, the historic third successive term for his government was a mandate for speed and continuity. He vowed that his administration will operate with triple the speed over the next five years, propelling India to the next level of development and fulfilling the ambition of Viksit Bharat by 2047. Mr Modi said, the government is working on a war footing to combat the incidents of paper leaks, ensuring that those who jeopardise the future of young Indians would not escape justice.

The debate, which unfurled over two days in the Lok Sabha, saw the Opposition demanding accountability from the government over allegations of leaks in the National Eligibility-cum-Entrance Test (NEET) and other examinations. Later, the Lok Sabha was adjourned Sine Die after adopting the Motion of Thanks to the President's address.

**<><><>**

The death toll in a stampede at a religious congregation in Hathras district of Uttar Pradesh has risen to 121. The stampede took place at a satsang of Bhole Baba in Phulrai village of Sikandra Rao tehsil yesterday. Officials said, the stampede took place when devotees tried to get a glimpse of the religious leader namely Bhole Baba after the event ended. State Chief Secretary Manoj Kumar Singh said, 72 bodies have been identified so far. Chief Minister Yogi Adityanath has ordered a thorough probe into the incident. A high level committee has been constituted to investigate the matter under chairmanship of ADG Agra Zone, which will submit its report within 24 hours. Our correspondent reports that Chief Minister will visit Hathras today.

Prime Minister Narendra Modi spoke to Uttar Pradesh Chief Minister and has announced an ex-gratia of two lakh rupees from Prime Minister's National Relief Fund for the next of the kin of each deceased in the mishap. The injured will be given 50 thousand rupees. Chief Minister Yogi Adityanath has also announced an ex-gratia of 2 lakh rupees each to the families of the deceased and 50 thousand rupees each to the

injured.

**<><><>**

External Affairs Minister Dr S Jaishankar reached Astana in Kazhakstan. He will represent Prime Minister Narendra Modi and lead the Indian delegation at the Shanghai Cooperation Organisation SCO Summit which will be held tomorrow. Kazakhstan's Deputy Foreign Minister Alibek Bakayev welcomed Dr Jaishankar on his arrival.

Yesterday, the External Affairs Minister met Deputy Prime Minister and Foreign Minister of Kazhakstan Murat Nurtleu.

**<><><>**

The Global India AI Summit 2024 will begin in New Delhi today. Union Electronics and IT Minister Ashwini Vaishnaw will inaugurate the summit. The two-day summit will feature a diverse array of sessions designed to delve deep into critical aspects of AI application, governance and for nurturing talent and scaling AI innovations.

**<><><>**

India's first solar mission Aditya-L1 spacecraft has completed its first halo orbit around the Sun-Earth L1 point. Indian Space Research Organisation, ISRO said, its station-keeping manoeuvre yesterday ensured its seamless transition into the second halo orbit. The Aditya-L1 mission, which is an Indian solar observatory at Lagrangian point L1, was launched on September 2, last year.

**<><><>**

Telangana government has granted remission to 213 prisoners, following petitions submitted by their family members to Chief Minister A Revanth Reddy requesting the release of their family members who have been languishing in jails for a long time. The Chief Minister responded to their petitions positively and ordered the officials to examine the chances of their early release based on the guidelines set by the Union and state governments.

**<><><>**

In Wimbleton Tennis, Rohan Bopanna with his Australian companion Matthew Ebden and Sumit Nagal along with his Serbian partner Dusan Lajovic will play their men's doubles opening matches today.

**IMD-MONSOON**

The Southwest Monsoon has further advanced into remaining parts of Rajasthan, Haryana and Punjab. India Meterological Department IMD said, the Southwest Monsoon has covered the entire country six days before the normal date. In its forecast it said, light to moderate rainfall accompanied with thunderstorm, lightning is expected in Northwest and Central part of the country during next four days. Punjab, Haryana, Uttarakhand and Gujarat is expected to experience very heavy rainfall today. Himachal

Pradesh, Delhi, Uttar Pradesh, Rajasthan, Chhatisgrah and Madhya Pradesh is expected to experience heavy rainfall today. Northeastern part of the country is also expected to get heavy to very have rainfall in the next four days.

**<><>ANUPAM/0747**

**REV. GLOBAL INDIA AI SUMMIT**

The Global India AI Summit 2024 will begin in New Delhi today. Union Electronics and IT Minister Ashwini Vaishnaw will inaugurate the summit. The two-day summit will feature a diverse array of sessions designed to delve deep into critical aspects of AI application, governance and for nurturing talent and scaling AI innovations. India has reiterated its commitment to harnessing AI's transformative potential by prioritizing responsible AI development while safeguarding ethical standards and inclusivity.

More from our correspondent.

**(V/C - ANUPAM)**

***The summit marks a pivotal moment for India as it underscores its commitment to fostering responsible artificial intelligence (AI) development on a global scale. It will serve as a pivotal platform for global stakeholders to collaborate, innovate, and shape the future of Artificial Inteligence. The summit also aims to set new benchmarks in addressing the multifaceted challenges and opportunities presented by AI. The day one of the summit will feature a diverse array of sessions designed to delve deep into critical aspects of AI application and governance. The second day will pivot towards nurturing talent and scaling AI innovations. The summit will provide a platform for leading international AI experts from science, industry, civil society, governments, international organizations, and academia to share insights on key AI issues and challenges. With Dipendra Kumar, Anupam Mishra, Akashvani News, Delhi.***

**BANGLADESH-INDIA CONTRIBUTION**

Bangladesh Prime Minister Sheikh recalled and appreciated India's contribution to

Bangladesh's War of Liberation in1971 during her discussions with Admiral Dinesh K Tripathi, Chief of the Naval Staff (CNS). Mr Tripathi is on an official visit to Bangladesh. He called on the Prime Minister at her Jatiya Sangsad Bhaban office in Dhaka. The Indian Navy Spokesperson on a social media platform 'X' informed that the Chief of Naval Staff apprised Bangladesh Prime Minister about the progress of ongoing bilateral maritime engagements between the two countries.

**<><><>**